క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

దక్కిలి: వీకేవైసముద్రం సర్పంచ్ డీపీ యాదవ్ శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ చేసిన మేలును వివరించారు. 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్‌లు డి.వెంకటరయ్య, రత్నయ్య, డి.సుధాకర్, డి.పోలయ్య, తిరుపమల, ధనయ్య, పెంచలయ్య, వేమనారారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు

గూడూరు రూరల్ : ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఆయన శుక్రవారం గూడూరులోని సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 13న అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పోలింగ్ సజావుగా సాగేలా ఓటర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల తరువాత రాజకీయ పార్టీల నాయకులు ప్రచారం చేయకూడదని తెలిపారు. పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



చిల్లకూరు : క్యాన్సర్‌తో బాధపడుతున్న బూదనం గ్రామానికి చెందిన కొల్లపూడి రమణయ్యకు చేడిమాలలోని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శుక్రవారం రూ.25 వేల సాయం అందించారు. ఆయన కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. చికిత్స తీసుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ట్రస్టు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులును సంప్రదించారు. ఆయన తన ప్రతినిధులు బాబు, చెంచుక్రిష్ణయ్య ద్వారా రూ.25 వేలు అందజేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సాయం అందిస్తామని వెల్లడించారు.

పేదల ప్రభుత్వానికి అండగా నిలవండి

కలువాయి: పేదల ప్రభుత్వానికి మరోసారి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం కోరారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించారని తెలిపారు. కరోనా కాలంలో పేదలకు మెరుగైన వైద్యం అందించారని గుర్తు చేశారు. చేసిన మంచిన గుర్తు పెట్టుకుని ఎన్నికల్లో వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న రసూల్

గూడూరు రూరల్ : జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ నూర్ బాషా సంఘం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రసూల్ తెలిపారు. ఆయన శుక్రవారం గాంధీనగర్, ప్రశాంతి నగర్, నాయీబ్రాహ్మణ వీధిలో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీనగర్ మెయిన్ రోడ్డులో నూర్‌బాషా సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లా ప్రచార కార్యదర్శి కాలేషా, డివిజనల్ అధ్యక్షుడు జలీల్, నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీముల్లా, సిద్దప్ప, మస్తాన్, మైమున, యస్దాని, విద్యాసాగర్, మగ్దూం మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని గుర్తించండి



ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిన గుర్తించి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె శుక్రవారం వెంకటగిరి పట్టణంలోని 20, 21, 22 వార్డుల్లో ప్రచారం చేశారు.

జన్మభూమి కమిటీలు వస్తే ఇక్కట్లు తప్పవు



చిల్లకూరు : 2014 నుంచి 2019 మధ్య ప్రభుత్వం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పథకం పొందాలంటే కమిటీ సిఫార్సు తప్పనిసరి చేసింది. కమిటీ సభ్యులు తమకు నచ్చిన, తమ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పథకాలు అందేలా చేశారు. పనిని బట్టి మొత్తాన్ని ముక్కుపిండి వసూలు చేశారు. దీంతో చాలామంది అర్హత ఉన్నా పథకాలు పొందలేకపోయారు. ఇంటి స్థలాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. 2019 నుంచి 2024 వరకు స్థానికంగా ఉండే వలంటీర్లు పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందించి పాలన అంటే ఇలా ఉండాలి అనిపించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మరోసారి కూటమి కట్టిన మూడు పార్టీలు అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలను తెరపైకి తీసుకువస్తాయని ప్రజలు భయపడుతున్నారు. జన్మభూమి కమిటీల వల్ల తాము పడిన ఇబ్బందులను గుర్తు చేసుకుంటున్నారు.

పింఛను రాకుండా అడ్డుకున్నారు



గతంలో పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నాను. అప్పుడు జన్మభూమి కమిటీలోని సభ్యులు రాకుండా అడ్డుకున్నారు. పలు మార్లు వారి వద్దకు తిరిగినా ఫలితం లేదు. అర్హత ఉన్నప్పటికీ పింఛను అందుకోలేక పోయాను. 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వారు మా ఇంటికి వచ్చి నా అర్హతను బట్టి పింఛను వచ్చేలా చేశారు. అలాంటి జన్మభూమి కమిటీలు మరలా వస్తే పేదల బతుకులు చితికి పోతాయి. – గోపాలయ్య, విద్యానగర్, కోట మండలం

జన్మభూమి కమిటీలతో మళ్లీ ఇబ్బందులు



జన్మభూమి కమిటీలు మళ్లీ వస్తే పేదలకు ఇబ్బందులు తప్పవు. వారు పగబట్టినట్లు అధికారాన్ని చెలాయిస్తారు. అలాంటి కమిటీలు వద్దు. గతంలో వారి తీరును చూశాం. అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారు. అందరిపైనా పెత్తనం చెలాయించారు. వారు చెప్పినట్లు చేయాలని హుకుం జారీ చేశారు. దీంతో పేదలకు పథకాలు అందలేదు. 2019లో మారిన ప్రభుత్వం వలంటీర్ల ద్వారా ప్రతి గడపకూ పథకాలు అందించింది.

– వల్లం బాలయ్య, వాకాడు మండలం

పెత్తనం చేసి బెదించేవారు



గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన జన్మభూమి కమిటీలలోని సభ్యులు పెత్తనం చేశారు. వారు చెప్పిన పని చేయకుంటే అధికారులను సైతం బెదిరించేవారు. దీంతో అర్హత ఉన్నా పథకాలు అందించలేకపోయారు. జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు మంజూరుచేశారు. 2019 నుంచి వలంటీర్లు వచ్చిన తరువాత అర్హతను బట్టి పథకాలు మంజూరుచేశారు. ఎవరి చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే నేరుగా అందాయి.

– వెంకటక్రిష్ణయ్య, చిట్టమూరు మండలం

ఓటు వేయలేదని స్థలం ఇవ్వకుండా అడ్డుకున్నారు



2014లో ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నా. రెవెన్యూ అధికారులు పట్టా ఇస్తామన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు అడ్డుకున్నారు. మాకు ఓటు వేయలేదని, స్థలం ఎలా ఇస్తారని రెవెన్యూ అధికారులతో వాదనకు దిగారు. నాకు ఇంటి పట్టా ఇవ్వకుండా చేశారు. ఇదేమిటని అడిగితే జన్మభూమి కమిటీ సభ్యులతో మాట్లాడుకోవాలని సూచించారు. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వంలో వలంటీర్లు ఇంటికి వచ్చి ఇంటి పట్టా ఇచ్చారు.

– జడ శ్రీనివాసులు, చిల్లకూరు దళితవాడ.

జన్మభూమి కమిటీలు వద్దు



గత ప్రభుత్వంలో సర్పంచులు కూడా జన్మభూమి కమిటీల మాట వినాల్సి వచ్చింది. లేకుంటే పంచాయతీలకు నిధులు వచ్చేవి కాదు. అర్హత ఉన్నా జన్మభూమి కమిటీ సభ్యులకు కొంత ఇచ్చుకుంటే కాని పథకాలు వచ్చేవి కాదు. గ్రామంలో కూడా వారి వల్ల ఒక్క పని కూడా చేయలేదు. ఇప్పుడు కూటమిని నమ్మి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయి. ప్రజలకు ఇబ్బందులు తప్పవు. ప్రజలకు ఉపయోపడని జన్మభూమి కమిటీలు వద్దనే వద్దు.

– బుడతాటి దయాకర్, పురుటిపాళెం, గూడూరు

జగనన్నే మళ్లీ సీఎం కావాలి



వాకాడు: గొల్లపాళెంలో ప్రచారం చేస్తున్న నేతలు



ముస్లిం కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు



కోట: రాఘవాపురంలో ప్రచారం చేస్తున్న నేతలు



చిల్లకూరు:ఓడూరులో సర్పంచ్ శారదమ్మ ప్రచారం



గూడూరు 21వ వార్డులో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

వాకాడు : పేదల కోసం ఆరాట పడే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వాకాడు గ్రామ ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం నేతలతో కలిసి వాకాడు గొల్లపాళెం, టెంకాయతోపు, రెడ్డిగారిదిబ్బ, దళితవాడ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, యల్లంటి శివారెడ్డి, యల్లంటి భాస్కర్‌రెడ్డి, వాకాటి రవికుమార్, చరణ్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి వాకాడు ముస్లిం కాలనీలో ప్రచారం చేశారు. కొడవలూరు దామోదర్‌రెడ్డి, యల్లంటి శ్రీధర్‌రెడ్డి, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, దువ్వూరు భార్గవ్‌రామ, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, యల్లంటి శివారెడ్డి, షబ్బీర్ పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

కోట: వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం జరుగుమల్లి, వంజివాక, మద్దాలి, తిన్నెలపూడి, రాఘవాపురంలో ప్రచారం చేశారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. రాఘవాపురంలో నాయకులు శ్రీరాంగురుస్వామి, ఉలవకాయల ప్రసాద్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. తమ్మినపట్నంలో సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం, ఓడూరులో సర్పంచ్ నాగిశెట్టి శారదమ్మ, పారిచెర్లవారిపాళెంలో స్థానిక నాయకులు, తిక్కవరం, కమ్మవారిపాళెం, బల్లవోలులో నాయకులు ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వరిదిరెడ్డి రామోహన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఇస్మాయిల్‌బాషా, నూరుల్లా, రషీద్, మారంరెడ్డి అమరనాథ్ రెడ్డి, దువ్వూరు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, కందలూరు మదన్‌మోహన్‌రెడ్డి, జయశేఖరరెడ్డి, గారా మాధవయ్య, నక్కా రాజేష్ పాల్గొన్నారు.

గూడూరు అభివృద్ధికి తోడ్పాటు అందించండి

గూడూరు రూరల్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ను గెలిపించి గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన శుక్రవారం గూడూరు పట్టణంలోని 21వ వార్డులో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, పుట్టయ్య, శశి, జీవన్‌కుమార్ యాదవ్, భరత్‌రెడ్డి, హషీం, మగ్దూం, గుణకల ప్రభాకర్, రాఘవేంద్ర పాల్గొన్నారు

మంచిని చూసి ఆశీర్వదించండి



ఆముదూరులో మాట్లాడుతున్న సాయికృష్ణ యాచేంద్ర

దక్కిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మంచిని చూసి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని వెంకటగిరి రాజా కుటుంబీకుడు సాయికృష్ణ యాచేంద్ర కోరారు. ఆయన శుక్రవారం ఆముదూరు, శివగిరి గ్రామాల్లో ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నేదురుమల్లితోనే అభివృద్ధి



కలిమిలిరాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేసిన టీడీపీ యువకులు

వెంకటగిరి రూరల్ : నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితోనే వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞకుమార యాచేంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతురశారద, బాలకృష్ణ, మస్తాన్‌యాదవ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. వారు శుక్రవారం వెంకటగిరిలోని 5, 14, 15 వార్డులో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. 14వ వార్డులో కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో 20 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తలపల మల్లికార్జున్, గిరీష్, అల్లం సాయి, వెంకటరత్నంరాజు, నారాయణ, సీనయ్య, శ్రీరామ్ రమణమ్మ, బాబ, రవి, పోలయ్య, వెంకటయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి16వ వార్డులో ప్రచారం చేస్తున్న సర్వజ్ఞకుమార యాచేంద్ర

● నేను ఎమ్మెల్యే అయితే..

వెంకటగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో నేదురుమల్లి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టాను. వెంకటగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణాన్ని స్మార్ట్ సిటీగా రూపొందిస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి మనసులో మాటను సాక్షితో పంచుకున్నారు.

– వెంకటగిరి(సైదాపురం)



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- ఇంటిలో మగ్గం పెట్టుకుని జీవనం సాగించే వారికి 300 చదరపు అడుగులకంటే ఎక్కువగా ఉన్నా ప్రభుత్వ పథకాలు వర్తింపు. విద్యుత్ మగ్గాల వారికి అదనంగా మరో 150 యూనిట్ల విద్యుత్ సరఫరాకు చర్యలు.
- డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి చర్యలు.
- బీహెచ్‌ఈఎల్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న 700 ఎకరాల్లో ఇండస్ట్రియల్ అభివృద్ధి. నిరుద్యోగులకు ఉపాధి కల్పన.
- దక్కిలి మండలంలో రూ.636 కోట్లతో ఆల్తూరు పాడు రిజర్వాయర్ నిర్మాణం.
- బాలాయపల్లి మండలంలో ఊట్లపల్లి 5వ బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్‌తో రైతులకు సాగునీరు.
- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మర్లపూడి, గులించెర్ల, కొమ్మిపాడు గ్రామాలకు సాగునీరు.
- కలిచేడులో 60 ఎకరాల్లో ఉన్న మైన్స్ కార్మిక సంక్షేమ సంసంద్ ఉన్నత పాఠశాల పునరుద్ధరణ.
- సోమశిల– కండలేరు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సరఫరా.
- కలువాయి నుంచి నేషనల్ హైవే 565 వరకు నాలుగులేన్ల రోడ్డు నిర్మాణం.
- ఎస్ఎస్ కెనాల్ నుంచి వెలుగోను చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు సరఫరా.

గూడూరు వాసులకు రెండు పూటలా నీటి సరఫరా

గూడూరు పట్టణ ప్రజలకు రెండు పూటలా తాగునీరు అందిస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. గూడూరు పట్టణానికి ఉన్న ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని స్మార్ట్ సిటీగా రూపొందిస్తానన్నారు. నియోజవకర్గంలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి సాక్షితో పంచుకున్నారు. – చిల్లకూరు



మేరిగ మురళీధర్

- గూడూరు పట్టణంలో ప్రధాన సమస్యలను గుర్తించి నవరత్నాలు వంటి 9 అంశాలను ప్రజలు ముందుకు తీసుకెళుతున్నా. వాకాడు స్వర్ణముఖి బ్యారేజీకి 3 టీఎంసీల నీరు కేటాయింపు, ముఖద్వారాల పూడికతీత, దుగరాజపట్నం దగ్గర ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు కృషి.
- స్వర్ణముఖి హైలెవల్ వంతెనతోపాటు తీర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, బీచ్‌లను అభివృద్ధి.
- ప్రతి కుటుంబానికి రెండు పూటలా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు.
- కరోనా కారణంగా కొన్ని పనులు పూర్తి చేయలేకపోయాం. వాటిని పూర్తి చేసేందుకు చర్యలు. రెండు పట్టణాలను కలుపుతూ చేపట్టిన వంతెన పనులు పూర్తి చేస్తా.
- గూడూరు పెద్ద చెరువును అభివృద్ధి చేసి ట్యాంకు బండ్‌లా మారుస్తా. డ్రైనేజి వ్యవస్థలో మార్పులు తీసుకువస్తా. పార్కులను ఆహ్లాదకరంగా తయారుచేస్తా.
- సాగరమాల కింద కనెక్టవిటీ రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటా.

ప్రగతి పథంలో గూడూరు

ఏపీలోని గూడూరు నియోజవర్గానికి ఒక ప్రత్యేక ఉంది. మైకా, సిలికా వంటి ఖనిజ సంపద ఇక్కడి సొంతం. ఈ ప్రాంతంలో నిమ్మ సాగు ఎక్కువగా ఉంది. దేశంలోనే అతిపెద్ద నిమ్మ మార్కెట్ ఇక్కడ ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరిగిన అభివృద్ధి కన్నా ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన పనులతో గూడూరు ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది.

– గూడూరు రూరల్

- ప్రజల ముంగిటకేప్రభుత్వ పథకాలు
- నాడు–నేడుతో పెనుమార్పులు
- విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక నిర్ణయాలు

గూడూరు పట్టణం గతంలో మున్సిపాలిటీగా ఉండగా నేడు గ్రేడ్–1గా మారింది. 7 కిలో మీటర్లలోని పలు గ్రామాలు విలీనం కావడంతో బాగా విస్తరించింది. ఐదేళ్లలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందడంతో ప్రజల జీవన ప్రమాణం మెరుగు పడింది. ప్రతి పంచాయతీలోనూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను నాడు–నేడు కింద అభివృద్ధి చేశారు. ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టి కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తున్నారు.

మరో పట్టణంగా గాంధీనగర్

గూడూరుకు తూర్పువైపున జాతీయ రహదారి ఉండడంతో పడమర వైపున ఉన్న రెండవ పట్టణం విస్తరిస్తోంది. ఇందులో భాగంగానే గాంధీనగర్ ప్రాంతంలో 3,046 టిడ్కో గృహాలు మంజూరు చేసి మరో పట్టణానికి శ్రీకారం చుట్టారు. అలాగే జగనన్న లేఔట్ ద్వారా 5,120 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి కాలనీ ఏర్పాటుచేశారు. రోడ్లు, మురుగు

53 కిలో మీటర్ల మేర సముద్ర తీరం

గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు, కోట, వాకాడు మండలాల్లో 53 కిలో మీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. అధికారులు 8 బీచ్‌లను గుర్తించారు. ఒక బీచ్‌కు 13 ఎకరాల స్థలాన్ని కేటాయించి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించారు. ఇవి అభివృద్ధి చెందితే పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుంది.





గూడూరు పట్టణం వ్యూ, గూడూరు నిమ్మ మార్కెట్‌లో నిమ్మకాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

కాలువలు, వీధి దీపాలతో కాలనీ ఎంతో సుందరంగా ఉంది.

అరుదైన ఖనిజ సంపద గూడూరు సొంతం

చిల్లకూరు, కోట మండలాల్లో సిలికాతోపాటు మైకా, క్వార్జ్ ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఈ ప్రాంతం అంతర్జాతీయ వ్యాపారంలో స్థానాన్ని దక్కించుకుంది.

నాడు–నేడుతో మారిన రూపురేఖలు

గూడూరు నియోజకవర్గంలో పాఠశాలలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలను నాడు–నేడు కింద అభివృద్ధి చేశారు. మొదటి దశలో 144 పాఠశాలలను రూ.26.66 కోట్లతో కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. రెండో విడతలో 155 పాఠశాలలను రూ.53.22 కోట్లతో రూపురేఖలు మార్చారు. అలాగే డిజిటల్ క్లాస్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. గోరుముద్ద కింద పిల్లలకు పోషహాకారాన్ని అందిస్తున్నారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కింద ప్రజల ఇంటి వద్దకే డాక్టర్లను పంపించి వైద్య సేవలు అందించారు. గూడూరు పట్టణం నడిబొడ్డున ఉన్న 100 పడకల ఏరియా ఆస్పత్రిని రూ.22 కోట్లతో విస్తరించారు. పెద్ద మసీదు ఎదురుగా శిథిలావస్థలో ఉండిన పైలేరియా ఆస్పత్రిని అభివృద్ధి చేస్తూ రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్‌గా తీర్చిదిద్దారు. చిల్లకూరు, చింతవరం, కోట, వాకాడు పీహెచ్‌సీలను రూ.8 కోట్లతో కొత్త భవనాలు నిర్మించారు. అందులో వసతులు కల్పించి వైద్య సిబ్బందిని నియమించారు. ప్రతి గ్రామంలోనూ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చారు. ప్రతి పేదవాడికీ ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

రైతులకు అండగా...

గూడూరు నియోజకవర్గంలో వరి, నిమ్మ ప్రధాన పంటలు. రైతులు పంటల సాగులో నష్టాలను చవిచూడకుండా విత్తన అభివృద్ధి, ఎరువులు, పురుగు మందులను సమీపంలోనే

ఏరియా ఆస్పపత్రికి	రూ.22 కోట్లు
కూరగాయల మార్కెట్‌కు	రూ.2 కోట్లు
రైతు బజారుక	రూ.1.15 కోట్లు
మున్సిపల్ కార్యాలయానికి	రూ.కోటి
సీసీ రోడ్లు, డ్రైన్లకు	రూ.1.20 కోట్లు
అగ్రి ల్యాబ్‌కు	రూ.80 లక్షలు
సంక్షేమ ఫలాలు మొత్తం	రూ.2,350 కోట్లు

అందించేలా ఆర్బీకేలను ఏర్పాటుచేశారు. రూ.80 లక్షలతో అగ్రిక్లినిక్‌ల ద్వారా స్థానికంగానే భూసార పరీక్షలు చేస్తూ రైతులకు వ్యయ ప్రయాసలను తగ్గించారు. సిబ్బందిని పొలాల వద్దకే పంపి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు.

గూడూరు నిమ్మకు ప్రత్యేక స్థానం..

గూడూరు నిమ్మకు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉంది. దేశంలోనే అతిపెద్ద నిమ్మ మార్కెట్ గూడూరులో ఉంది. ఈ నిమ్మ మార్కెట్‌కు అనుబంధంగా గూడూరు, చిల్లకూరు, ఓజిలి, వెంకటగిరి, బాలాయపల్లి, సైదాపురం మండలాల్లో 8 వేల ఎకరాల్లో 5700 మంది రైతులు నిమ్మ సాగు చేస్తున్నారు. గూడూరు నిమ్మ మార్కెట్‌లో 36 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయి. 100 మందికి పైగా బయ్యర్లు ఉన్నారు. ఇక్కడి నుంచి ఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, అహ్మదాబాద్, జైపూర్, పాట్నా, గోరఖ్‌పూర్, ఒడిశా, రాంచి, సిలిగురితోపాటు దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు నిమ్మకాయలు ఎగుమతి అవుతున్నాయి. ప్రస్తుతం రోజుకు సుమారు 500 బస్తాల వరకు ఎగుమతి అవుతున్నాయి.

ఆశీర్వదించండి.. సేవకుడిలా పనిచేస్తా



మర్లపూడిలో ప్రజలకు అభివాదం చేస్తున్న నేదురుమల్లి

సైదాపురం: ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మర్లపూడి, చాగణం, సైదాపురంలో ప్రచారం చేశారు. ఆయనకు మర్లపూడిలో వరదబండి ప్రభాకర్‌రెడ్డి, చీర్ల బ్రదర్స్, హరికృష్ణ, అనీల్, నారాయణరెడ్డి, అఖిల్ ఘన స్వాగతం పలికారు. చాగణంలో కమలపూడి చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, వేణురెడ్డి, వీరరాఘరెడ్డి, సుబ్బరాఘవ రెడ్డి, సైదాపురంలో మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లురెడ్డి స్వాగతం పలికారు. అరటి పండ్లతో చేసిన గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. బస్టాండ్‌లో అభిమానులు గజమాలతో సత్కరించారు. రామ్‌గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు శారద, పెంచలయ్య, శివయ్య, ఎంపీటీసీలు శ్రీనివాసులు, వెంకటరమణయ్య, పద్మ, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, శ్రీనివాసులుయాదవ్, చిరంజీవి, రవిచంద్ర, మాణిక్యం, వెంకురెడ్డి, రమేష్, గంగయ్య, కేశవులు, సాంబయ్య, అనీల్, శివ, యోగి, శ్రీనివాసులు రాజు, పెంచలయ్య, ఈశ్వరయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఓజిలి: తిరుపతి జిల్లాలోని ఈఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో 2024-25లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ రజనీకుమారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరంలో విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాసైన గిరిజన, గిరిజనేతర విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే వారు ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో మిగిలిన ఖాళీలకు www.aptwgurukulam.ap.gov.in ను సంప్రదించాలన్నారు. 03-05-2024 నుంచి 18-05-2024 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7842781681, 8374688186ను సంప్రదించాలని కోరారు.

నేడు నాయుడుపేటలో ర్యాలీ

నాయుడుపేటటౌన్: సూళ్లూరుపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య సారథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార ర్యాలీని నాయుడుపేటలో శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. సంజీవయ్యతో పాటు నాయకులు పట్టణంలోని గాంధీపార్కు వద్ద నుంచి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా ఈ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

చిల్లకూరు : క్యాన్సర్‌తో బాధపడుతున్న బూదనం గ్రామానికి చెందిన కొల్లపూడి రమణయ్యకు చేడిమాలలోని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శుక్రవారం రూ.25 వేల సాయం అందించారు. ఆయన కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. చికిత్స తీసుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ట్రస్టు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులును సంప్రదించారు. ఆయన తన ప్రతినిధులు బాబు, చెంచుక్రిష్ణయ్య ద్వారా రూ.25 వేలు అందజేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సాయం అందిస్తామని వెల్లడించారు.

భారీ బందోబస్తు ఏర్పాట్లు



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి

సూళ్లూరుపేట: నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సమస్యాత్మక గ్రామాలు, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో మాత్రం ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు సృష్టించినా, గొడవలకు దిగినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే శనివారం నుంచే 144 సెక్షన్ అమలులో వుంది కనుక అందరూ అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లోని ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో, సూళ్లూరుపేట పట్టణంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించామని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినట్టుగా ఫిర్యాదులొస్తే వెంటనే స్పందించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఈ రెండు, మూడు రోజులు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు.

పోలింగ్‌కు అంతా సిద్ధం చేస్తున్నాం



మాట్లాడుతున్న చంద్రముని

సూళ్లూరుపేట : నియోజకవర్గంలో సోమవారం నిర్వహించనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 304 పోలింగ్ కేంద్రాల్లో 2,42,610 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వివరించారు. ఈ పోలింగ్ నిర్వహణకు 44 మంది సెక్టోరియల్ అధికారులు, వెబ్‌కాస్టింగ్ కోసం 130 మంది సిబ్బంది పనిచేస్తారని తెలియజేశారు. వీరితోపాటు 44 రూట్లలో ఎన్నికల సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు బస్సుల ద్వారా చేరవేస్తారని తెలిపారు. ఇందులో 304 పోలింగ్ కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి ఒక పోలింగ్ అధికారి, ఇద్దరు సహాయ పోలింగ్ అధికారులు ఉంటారు. ఆదివారం ఉదయం నుంచి ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల సామగ్రిని అందజేసి సాయంత్రానికి ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని చేరవేస్తారని చెప్పారు. ఇందుకోసం 120 బస్సులు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఆ కమిటీల అరాచకాలకు హద్దేలేదు

- టీడీపీకిఅధికారం ఇస్తే.. మళ్లీ జన్మభూమి కమిటీల దందా..!
- ప్రభుత్వ పథకాలకు లంచం వసూలు చేసిన తమ్ముళ్లు
- ఇపుడు సూపర్‌సిక్స్ పేరిట మరో మోసానికి సిద్ధం

గత టీడీపీ హయాంలో రేషన్ కార్డు కావాలన్నా.. సర్టిఫికెట్ తీసుకోవాలన్నా.. పక్కా ఇంటికి దరఖాస్తు చేసుకోవాలన్నా.. ఆఖరికి బ్యాంకు నుంచి రుణం పొందాలన్నా ముందుగా జన్మభూమి కమిటీల ముందు చేతులు కట్టుకుని నిల్చోవాలి. పచ్చ కమిటీ నేతలకు లంచం ఇచ్చి, వారిని ప్రసన్నం చేసుకోవాల్సిందే. ఆ ఊర్లో పింఛనుదారుడు మరణిస్తేనే కొత్త పింఛను మంజూరు చేయడానికి ఈ జన్మభూమి కమిటీలు అనుమతి ఇచ్చేవి. ఎందుకంటే టీడీపీ అధికారంలోకి రాగానే 'పచ్చ' నేతలు చెప్పిందే చట్టం.. చేసిందే న్యాయం అన్నట్లుగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. కమిటీలో ఉన్న టీడీపీ సభ్యులు చెబితేనే సంక్షేమ పథకాలు ఇవ్వాలనే చట్టం తీసుకొచ్చింది. అలాంటి దుర్మార్గపు పాలనతో విసిగిపోయిన ప్రజలు 2019లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పట్టం కట్టారు. అప్పటి నుంచి నేటి వరకు అన్ని పథకాలు గుమ్మం వద్దకే వస్తున్నాయి. అయితే మళ్లీ ఇప్పుడు అబద్ధాలతో కూడిన మేనిఫెస్టోను సూపర్‌సిక్స్ పేరుతో ప్రజలను నమ్మించి మరోసారి మోసం చేసిందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడు. పొరపాటున చంద్రబాబును నమ్మితే జన్మభూమి కమిటీల గూండాగిరికి బలైపోయినట్లే.

సూళ్లూరుపేట : అమలు చేయలేని 600 అబద్ధాల వాగ్దానాలు ఇచ్చి 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దగా చేశారు. కేవలం జన్మభూమి కమిటీలు అనుమతించిన వారికే సంక్షేమ పథకాలు ఇచ్చి, మిగిలిన వారిని ఇబ్బందుల పాలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రతి పంచాయతీలో టీడీపీకి చెందిన గ్రామస్థాయి నాయకులతో ఒక జన్మభూమి కమిటీ ఏర్పాటు చేశారు. ఎవరైతే టీడీపీకి ఓటు వేయలేదో గుర్తించి వారికి ఎలాంటి ప్రభుత్వ పథకం అందకుండా చూశారు. ఇదే అదనుగా ఈ కమిటీలు ప్రజలను దోచుకోవడం మొదలు పెట్టాయి. రేషన్‌కార్డు కావాలన్నా, సర్టిఫికెట్ కావాలన్నా వారి చుట్టూ తిరగాల్సిందే.



జన్మభూమి కార్యక్రమంలో అర్జీలిచ్చేందుకు వచ్చిన మహిళలు (ఫైల్)



బేరి పంట్రంగంలోని పూరిళ్లు (ఫైల్)

అర్హులకు అందని ద్రాక్షలా పథకాలు

టీడీపీ పాలనలో నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షలా మారాయి. గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేరుతో నియమించిన టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకుంటేనే ప్రభుత్వ పథకం ఏదైనా వస్తుంది. ఇలా టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల వారు గ్రామాల్లో రాక్షస పాలన సాగించారు. నిజంగా అర్హులకు పథకాలు మంజూరు చేస్తామంటే అధికారులు కూడా చేతులెత్తేసే పరిస్థితి ఎదురైంది. నిజమైన లబ్ధిదారుడు అధికారుల వద్దకొచ్చి దరఖాస్తు చేసుకుంటే తామేమీ చేయలేమని, జన్మభూమి కమిటీ వద్ద అనుమతి తెచ్చుకోవల్సిందేనని చెప్పి పంపించేవారు. దీంతో తెలుగుతమ్ముళ్లకు, వారి అనుచరులకు తప్ప అర్హులకు పథకాలు మంజూరు చేసిన దాఖలాలు లేవు. ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన టీడీపీ అందరినీ నట్టేట ముంచేసింది. దీంతో పెద్దమనిషిని 2019లో ఇంటికి సాగనంపించి జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీలకతీతంగా, కుల, మతాలకతీతంగా పేదరికమే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి నిరుపేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

పింఛన్ కోసం ఎక్కని గడపలేదు



నాకు 60 సంవత్సరాలు పూర్తయినప్పటినుంచి జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు ఇస్తూనే వచ్చాను. నాపై వైఎస్సార్‌సీపీ ముద్ర వేసి జన్మభూమి కమిటీ వారు నా పేరును తిరస్కరించారు. అప్పటి నుంచి 2019 దాకా పింఛన్ కోసం నేను ఎక్కని గడప లేదు. అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎవరూ కనికరించలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడమే తరువాయి వలంటీర్లు నేరుగా ఇంటికొచ్చి పింఛన్ మంజూరుచేశారు. అంతేకాదు ప్రతి నెలా ఒకటోతేదీన ఇంటికొచ్చి జీతమిచ్చినట్లు పింఛను ఇస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని నేనెప్పుడూ చూడలేదు. ముఖ్యమంత్రి రుణం తీర్చుకోవాలి.

– సుబ్రమణ్యం, దేగావారి కండ్రిగ, సూళ్లూరుపేట మండలం

వంద అర్జీలు ఇచ్చాం



మేము తీరప్రాంతానికి అతి దగ్గరలో, బంగాళాఖాతానికి ఆరు కిలోమీటర్ల దూరంలోని పులికాట్ సరస్సు దీవిలో ఉంటున్నాం. చంద్రబాబు హయాంలో అయిదేళ్ల పాటు పక్కా ఇల్లు కావాలని ఓ వందసార్లు అర్జీలు ఇచ్చి వుంటాం. మేమే వైఎస్సార్‌సీపీకి సానుభూతి పరులంటూ జన్మభూమి కమిటీ వారు నిర్ధారించి ఇల్లు మంజూరు చేయలేదు. మాకే కాదు ఈ గ్రామంలో యాదవ కుటుంబాలన్నీ వైఎస్సార్‌సీపీకి సానుభూతి పరులని చెప్పి ఎవ్వరికీ ఇక్కడ ఇల్లు ఇవ్వలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే జగనన్న ఇళ్ల పథకంలో ఇల్లు నిర్మించుకున్నారు.

– జడ శీనయ్య, చంద్రమ్మ, బేరి పంట్రంగం, సూళ్లూరుపేట మండలం

వర్గీకరణపై టీడీపీ వంచన



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజును శాలువ కప్పి సత్కరిస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్: ఎస్సీ వర్గీకరణ విషయంలో టీడీపీ, బీజేపీలు మాదిగలను మోసం చేశాయని వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు పేర్కొన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని సంక్షేమ బాటలో నడుపుతూ మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకించిన మంద కృష్ణ మాదిగను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. జగనన్నను సీఎంగా చేసుకునేందుకు అన్ని నియోజకవర్గాల్లో ఉన్న మాదిగలను కలసి సహకరించాలని కోరుతున్నట్లు వివరించారు. ముందుగా రాష్ట్ర అధ్యక్షుడిని జిల్లా నాయకులు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుటూరు హజరత్, నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, పాతగుంట రాజశేఖర్, నరేష్, కంట్లాం నాగరాజు, మనోహర్, గోపి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సుపరిపాలనకు ఓటేద్దాం



పెళ్లకూరు : భారీ మెజారిటీ సాధిస్తామంటున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



డీవీ సత్రం: తల్లంపాడు గ్రామంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు రామచంద్రారెడ్డి

- పచ్చి మోసగాడు చంద్రబాబు నమ్మొద్దు
- జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లు అందించిన సుపరిపాలనను మళ్లీ ఆశీర్వదించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని అర్ధమాల, ఆర్లపాడు గ్రామాల్లో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను, ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలించాలని ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల జగనన్న పారదర్శకమైన పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చిన జననేతను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో పేదలను పట్టించుకోకుండా జన్మభూమి కమిటీలకు ప్రజాధనాన్ని దోచిపెట్టారని విమర్శించారు. మళ్లీ అధికారం కోసం దోపిడీ ముఠాకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా కలిసి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. టీడీపీ నాయకులు చెప్పే అబద్ధాలను నమ్మొద్దని, బాగా ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు నేరుగా అందించే జగనన్న సుపరిపాలన కోసం ప్రతి ఒక్కరూ కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం నాయకులు వినోద్‌కుమార్‌రెడ్డి, రాజారెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కిలివేటికి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

తడ: మరో రెండు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ మొదలు కాబోతున్న తరుణంలో ఎన్నికల ప్రచారం వేగవంతం అయింది. అందులో భాగంగా వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ మద్దిల గురుమూర్తికి మద్దతుగా తడ మండల నాయకులు శుక్రవారం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బీవీ పాళెంలోని పార్టీ సీనియర్ నాయకులు జీ రత్నం ఇంటి నుంచి బైక్ ర్యాలీ మొదలై సరిహద్దు గ్రామం పన్నంగాడులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుని అక్కడ పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై రామాపురం, తడ మీదుగా కాదలూరు సర్కిల్ చేరుకుని ''జగనన్న కోసం మేమంతా సిద్ధం'' అటూ నినాదాలు చేశారు. ర్యాలీలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి కార్తిక్, ఎంపీపీ కే రఘురెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆర్కే సుందర్‌రెడ్డి, నాయకులు మారంరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, కిలివేటి విజయ్‌కుమార్, కొమ్మల శేఖర్‌బాబు, పాలా మహేశ్వర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్‌పై అవగాహన

ఎన్నిక సమయంలో ఎలక్ట్రానిక్ యంత్రంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంబంధించిన ఫ్యాను గుర్తు ఎక్కడ ఉంటుంది? ఎక్కడ బటన్ నొక్కితే ఓటు వారికి చేరుతుందనే వివరాలను పార్టీ నాయకులు నమూనా ఓటింగ్ యంత్రాల సహకారంతో వివరిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్వగ్రామం కాదలూరు, దాని చుట్టుపక్కల గ్రామాల్లో సంజీవయ్య సోదరుడు విజయ్‌కుమార్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమంలో తిరుమూరు రవిరెడ్డి, మారంరెడ్డి మునీష్‌రెడ్డి, కామిరెడ్డి గిరిరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇనుగుంటలో ప్రచారం

ఓజిలి: మండలంలోని ఇనుగుంట గ్రామం, ఎస్సీ కాలనీలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పేదల అర్థికంగా ఎదగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు మంచి జరుగుతుందని, పథకాలన్నీ లబ్ధిదారులకు అందుతాయని చెప్పారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంబంధించి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. వజ్జవారిపాళెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు.

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ప్రచారం

దొరవారిసత్రం : మండలంలోని కొత్తపల్లి, తల్లంపాడు, మొదుగులపాళెం, వేటగిరిపాళెం, బురదముడు, లింగంపాడు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం ముమ్మరంగా చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ మద్దిల గురుమూర్తికి ఫ్యాన్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేస్తే అన్ని పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రజలకు తెలియజేశారు. బాబు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయమని చెప్పారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి, తిరుపాల్, ప్రసాద్ నాయుడు, నాగూరయ్య, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిబాబు, పురుషోత్తం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం

నాయుడుపేటటౌన్ : సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం తథ్యం అని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆయన పట్టణంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ, టీడీపీ 2014లో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చినట్టుగానే మళ్లీ ఇప్పుడు చేస్తున్నారని ప్రజలు వారికి గుణపాఠం చెబుతారన్నారు. పాత ట్రెజరీ వీధి, బాలాజి గార్డెన్, పాత వెంకటగిరి రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్న రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవయ్య కుమార్తెలు కిలివేటి సౌజన్య, దివిజ, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, స్థానిక కౌన్సిరల్ మల్లు నీరజ, నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, అన్నేమేటి చంద్రారెడ్డి, నల్లు కస్తూరయ్య, ఆనం కుమార్, యాకసిరి ప్రసాద్ పాల్గొన్నారు.





కరపత్రాలతో ప్రచారం చేస్తున్న సంజీవయ్య కుమార్తె, నాయుడుపేటలో ప్రచారం చేస్తున్న సంజీవయ్య కుమార్తెలు సౌజన్య, దివిజ, సుధాకర్ రెడ్డి, దీపిక

108 కలశాలతో చెంగాళమ్మకు పూజలు



108 కలశాలతో ఊరేగింపుగా చెంగాళమ్మ ఆలయానికి వస్తున్న వేనాటి రామచంద్రారెడ్డి

సూళ్లూరుపేట : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించాలని వైఎస్సార్ సీపీ నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ తల్లికి 108 కలశాలతో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయన కార్యాలయంలో వేదపండితులతో 108 కలశాలను ఏర్పాటు చేసి అక్కడే పూజలు చేసి 108 మహిళలతో తప్పెట్లు, తాళాలు, బాణాసంచా వేడుకలతో ఊరేగింపుగా చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు. కలశాలతోపాటు అమ్మవారికి పసుపు, కుంకుమ సారెలు సమర్పించి వైఎస్సార్‌సీపీ రెండోసారి అధికారంలోకి రావాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ముంగర అమరావతి, కౌన్సిలర్ సౌజన్య, ఇంకా కుప్పంపాటి రాజేశ్వరి భారతి, స్వప్న, నిషాద్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని శిక్షించాలి

ఏర్పేడు: బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్యపై రాయితో దాడిచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఏర్పేడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి మద్దతుగా ఆర్.కృష్ణయ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడి చేసిన ఘటనలో ఆయన వీపుపై గాయమైంది. పోలీసులు నిందితుడిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలిపారు.

కృష్ణయ్యపై దాడి దుర్మార్గం

రేణిగుంట: రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యపై రాయితో దాడి దుర్మార్గమని, బీసీలపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నట్లు బీసీ నాయకుడు, రేణిగుంట మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గంగారి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్. కృష్ణయ్యపై ఏర్పేడులో గురువారం జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఇలాంటి దాడులు చేయించిన చంద్రబాబునాయుడుకు వచ్చే ఎన్నికల్లో బీసీలంతా తగిన బుద్ధి చెబుతారన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ కుట్ర వెనుక దాగిఉన్న ప్రధాన సూత్రదారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



పెళ్లకూరు: కర పత్రాలు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



తడ: రత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ



తడ: ఓటును ఎలా వేయాలో వివరిస్తున్న కిలివేటి విజయ్



ఓజిలి: ఇనుగుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు



డీవీ సత్రం: కొత్తపల్లి ఎస్సీ కాలనీ వాసులతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి